# మంచి మనసు

♦ రచన: శ్రీ కలగర్ల నీలకంఠేశ్వరరావు ♦

(గత సంచిక తరువాయి)

వాసవి ఆలోచనలో పడింది.

'వాసవీ' అటు చూడు అంది కమల.

వాసవి చూసింది. దూరంగా ప్రిన్సిపాలు రూమునుండి భయటకు వస్తున్న రాజశేఖరం కనిపించేడు.

'వాసవీ' అతను దగ్గరకు రాగానే పిల్చి చివాట్లు పెడతా ఇక్కడ ఎవ్వరూ లేరు. ఈ విషయిం మనముగ్గురిలోనే వుండిపోవాలి అంది కమల.

'వద్దు కమలా అతను చాలా మంచివాడు అతనుచేతివ్రాత కాదేమో ఆలోచించు' అందామనుకోంది వాసవి. కానీ రాజశేఖరం కమలకు వ్రాసిన ఉత్తరం జ్ఞాపకం రాగానే ఆ ప్రయత్నం విరమించింది.

రాజశేఖరం దగ్గరకు రాగానే 'మిష్టర్' అని పిలిచింది కమల రాజశేఖరం ఆగేడు. ఒక్క కమలే వుంటే అతను వెళ్ళకపోయేవాడేమో. వాసవిని చూడగానే అతను వారిద్దరివద్దకు వచ్చి 'ఏమిటండీ' అన్నాడు.

'మీకు చెల్లెలు వుందా?' హఠాత్తుగా వేసిన కమల ప్రశ్నకు ఆశ్చర్యపోయేడు రాఖశేఖరం.

'అలా అడుగుతున్నారేమిటి?' అన్నాడు.

'సమాధానం చెప్పండి మీకు సిష్టర్స్ వున్నారా?' రెట్టింపు స్వరంతో అంది కమల.

'వున్నది.'

'ఆమెకు ఎవరేనా ప్రేమలేఖ రాస్తే. ఆ రాసినవాణ్ణి ఏం చేస్తారు?'

'చాచి చెంపమీద కొడ్తాను.' అన్నాడు రాజశేఖరం.

'అదే పని మీరు చేసివుంటే.' అని ప్రశ్నించింది కమల.

'శిక్ష అనుభవించడానికి సిద్ధంగా వుండేవాణ్ణి.'

'అయితే అనుభవించండి.' అంటూ రాజశేఖరం చెంప మీద బలంగా కొట్టింది కమల. వాసవి ఈ హఠాత్పరిణామానికి ఆశ్చర్య పోయింది.

రాజశేఖరం కళ్ళు చింత నిప్పుల్లా తయారయ్యాయి. కోపంతో అతని శరీరం వణకిపోయింది. పిడికిలి బిగించి 'ఈడియెట్' అంటూ కమలమీదకు రాబోయేడు.

'ఆగండీ.' అంటూ ఇద్దరికీ మధ్యగా నిల్చుంది వాసవి.

వాసవిని చూసి రాజశేఖరం ఆగేడు.

వాసవి రాజశేఖరాన్ని అసహ్యంగా చూసి 'ఏం? శిక్ష అనుభవిస్తానన్నారుగా? ఎందుకంత కోపం:'అంది.

'సారీ, వాసవీ! మీరు పొరబడుతున్నారు. నేనేం తప్పుచేసేను.' అన్నాడు.

'మీరేం తప్పు చేయలేదూ కానీ ఇదేమిటి?'అంటూ వాసవి కమల ఉత్తరాన్ని అతని మీదకు విసిరింది.

రాజశేఖరం ఉత్తరం తీసికొని చదివేడు. 'ఛీ! ఈ ఉత్తరం నాదికాదు. అసలు కమల అంటే ఎవరో నాకు తెలియదు.' అన్నాడు.

'రాజశేఖరం గారూ, ఆడపిల్లలంటే అంత అలుసుగా తిసికోకండి. ఈ ఉత్తరం మా పెద్దలచేతిలో పడితే నా జీవితం యేమయ్యేది. ఇంకోసారి ఇలాంటి తప్పుడుపనులు చేస్తే ప్రిన్సిపాలుకి రిపోర్టు ఇవ్వకపోతే నాపేరు కమల కాదు.' అంది కమల.

'ఓ కమలంటే మీ రన్నమాట. చూడండి నన్నపారంచేసుకొంటున్నారు. అది నాచేతివ్రాతగాదు నన్ను నమ్మండి' అన్నాడు నీళ్ళు నిండిన కళ్ళతో.

'వెళ్ళండి. మీరు ఒక ఆడ పిల్లచేత ఇన్ని మాటలు తిన్నానన్న అవమానంతోనైనా ఇలాంటి పనులు చేయకండి.' అంది కమల.

అప్పటికే వీరి సంభాషణం ఆ రూములోనికి వచ్చిన ఆ అమ్మాయిలంతా వింటున్నారు. రాజశేఖరం తలవంచుకొని 'కమలగారూ! ప్రస్తుతం మీరు నామాట నమ్మలేక, నన్నింత అవమాన పరిచేరు. ఇదే మరొకస్టూడెంటు అయితే ఈ పాటికి ప్రతికారం తీర్చుకొనేవాడు. నిజం నిలకడపై తేలుతుంది. వస్తాను. వాసవిగారూ గుడ్ బై!' అంటూ భారంగా అడుగులు వేసుకొంటూ వెళ్లిపోయేడు రాజశేఖరం,

ఆ మర్నాడు వాసవికి రాజశేఖరం కాలేజీలో కనిపించలేదు. వారం రోజులతరువాత తెలిసింది. రాజశేఖరం కాలేజీనుండి టిసి పుచ్చుకొని వెళ్ళిపోయేడని. ఈ విషయం వాసవి కమలతో చెప్పింది.

'పీడ విరగడై పోయింది' అంది కమల.

వాసవికి మనస్సులో ఏదో బాధ 'నిజం నిలకడపై తేలుతుంది' అంటూ బాధతో వెళ్ళిన రాజశేఖరం మాటి మాటికీ గుర్తువస్తున్నాడు. పుస్తకం తెరిచి చదువుదామను కుంటే కన్నీళ్ళతో నిండిన రాజశేఖరం ముఖం 'నన్ను నమ్ము వాసవీ!' అనట్టుగా కనబడుతుంది.

యాంత్రికంగా రోజులు దొర్లిపోతున్నాయి. ఒక నాడు వాసవి కాలేజీ గర్ల్స్ కామన్ రూములో కూర్చొని 'హిందూ' పేపరు చదువుతుంది. ప్రక్క క్లాసునుండి మాటలు వినబడుతున్నాయి.

'ఒరే! అన్యాయంగా రాజశేఖరాన్ని కాలేజీనుండి పంపించేసామురా.' అన్న ఒక గొంతు వినబడింది.

'అన్యాయమా? వాడి కెంతగర్వం క్లాసులవుతుంటే డిస్టర్బ్ చేయకండీ అని చెప్పడం. ప్రిపేర్టులో కాస్త కాపీ ఇవ్వమంటే ఇవ్వలేదు. పైగా మొన్నటి ఎలక్షన్సులో నాకు వ్యతిరేకంగా నున్న కేండిడేట్ ని సపోర్టు చేసేడు. ఈ కక్షంతా మనస్సులో పెట్టుకొని వాడి హేండ్ రైటింగుతోనే ఒక ఉత్తరం కమలకు రాసినట్టు రాసి కమల ఇంటి ఎడ్రసు పోస్టుచేసేను. దెబ్బతో పీడ విరగడైంది.' అన్నది ఇంకొక గంతు. ఆ గొంతును పోల్చింది వాసవి. అది 'కాలేజీ రౌడీ' అని పేరుపొందిన నాగభూషణం గొంతు.

'తను రాజశేఖరాన్ని ఎంతగా అపార్థం చేసుకుంది అన్యాయంగా అతనిమీద అభాండంవేసి వీళ్ళందరూ రాజశేఖరాన్ని కాలేజీనుండి పంపిచేసేరు. పాపం ఆనాడు రాజశేఖరం ఎంతగా అవమానపడ్డాడు. తను గూడా దూరం ఆలోచించక కమలతోపాటు రాజశేఖరాన్ని అనవసరంగా ఎన్నోమాటలు అంది. రాజశేఖరం, అన్నట్టుగానే నిజం నిలకడమీద తేలింది. ఇప్పుడు రాజశేఖరం ఎక్కడున్నాడో? తన గురించి ఎంతబాధ పడతాడో రాజశేఖరమే చెడ్డవాడైతే తనతో ఆనాడు పార్కులో మర్యాదాగా ప్రవర్తించేవాడా? ఛీ! తన పాపానికి ప్రాయశ్చిత్తం లేదు. తనను భగవంతు డెన్నటికీ క్షమించడు.' వాసవి కంటివెంబడి నీళ్లు వచ్చేయి.

'వాసవీ! ఏం జరిగింది? ఎందుకలా ఏడుస్తున్నావు అంటూ కమల వచ్చింది.

వాసవి వణుకుతున్న స్వరంతో 'కమలా మనం రాజశేఖరానికి అన్యాయం చేసేము. ఆ ఉత్తరం ఆయన రాసింది కాదు.' అంది.

'ఏమిటి వాసవీ ఏమిటంటున్నావు' అంది.

వాసవి తను అంత క్రితం విన్న సంభాషణ కమలతో చెప్పింది. అంతా విని కమల 'నిజమే వాసవీ! పాపం! అన్యాయంగా ఆయన్ని అవమాన పర్చేము. దానితో అతను కాలేజీనుండి వెళ్ళిపోయేడు. నా వల్ల అతన్ని నువ్వు దూరం చేసికొన్నావు. క్షమించు.' అంది.

ఆనాటినుండీ వాసవికి రాజశేఖరం గుర్తుక వచ్చేసరికి ఎంతోబాధ కలుగుతుండేది ఇంతలో పరీక్షలువచ్చేయి. వాసవి పరీక్షలు రసి ఫస్టుక్లాసులో పాసవుతా నను కొంది. విధిఅను కూలించలేదు ఆ యేడు పరీక్షలో వాసవి తప్పింది. 'రాజశేఖరానికి చేసిన అన్యాయం నన్నిలా పీడిస్తుంది' అనుకొంది వాసవి. రెండవసారి వెళ్ళింది. అప్పుడు కూడ ప్రాక్టికల్స్ లో పోయి పరీక్ష పోయింది. మూడవసారీ అంతే అయింది.

'నే చెపితే విన్నావా తల్లీ? డాక్టరు చదువుతానని వెళ్ళేవు. మూడుసార్లు పరీక్షపోయింది. నామాట విని ఇక ఈ చదువు మానేసి ఇంటి పట్టునే వుండు.' అన్నారు వాసవి తండ్రి రామనాథం.

'ఈ ఒక్కసారీ పరీక్షకు వెళ్లనీ నాన్నా' కాకపోతే మానేస్తాను అంది వాసవి.

'సరే నీ ఇష్టం కానీ ఈసారి పాసయిన, ఫేలయినా నీ వివాహం చేయటంమాత్రం ఖాయం. మొన్న విశాకట్నంనుండి మంచి సంబంధం వచ్చింది. అబ్బాయి ఎమ్.కాం. చదువుతున్నాడట లక్షణంగా వుంటాడు. నీ కిష్టమైతే చెప్పు పరీక్షలు కాగానే వచ్చి చూడమని రాస్తాను.' అన్నారు రామనాథం.

వాసవి తలవంచుకొని 'మీ ఇష్టప్రకారం కానీయండి నాన్నా' అంది.

తండ్రి బలవంతంవల్ల తను నాలుగోసారి పరీక్ష కెళ్లింది. ఇప్పటివరకూ అన్ని పేపర్లూ బాగానే రాసింది. రేపటి పేపరు ఎలా వుంటుందో.

'ఇంకా పడుకోలేదా వాసవీ. తెల్లవారితే పరీక్ష. లే వెళ్ళి పడుకో. అన్న తల్లిమాటలతో గతాన్ని నెమరువేసుకున్న వాసవి ఈ లోకంలోనికి వచ్చి నిద్రపోవటానికి మంచంవద్దకు వెళ్లింది.

ఇన్విజిలేటరు ఇచ్చిన క్వశ్చన్ పేపరును చూసింది వాసవి ఒక్కసారిగా గుండె ఆగినంత పనైంది. పరీక్షా హాలంతా కళ్ళముందు గిర్రున తిరుగుతున్నట్టనిపించింది. ఆ పేపరులో ఒక ప్రశ్న తప్ప మిగతా వేవీ తను ప్రిపేరుగా లేదు. వాసవి కంటినుండి నీరు క్రిందనున్న బ్లాటింగ్ పేపరుపైబడి ఇంకిపోయింది. కన్నీళ్ళను తుడుచుకొని తనకు వచ్చిన ప్రశ్నకు జవాబు అరగంటలో రాసి పేపరు ఇన్విజిలేటరు కిచ్చి, వెనుకనుండి ఆయన పిలుస్తున్నా వినక కాలేజీనుండి బయటకు వచ్చి వేసింది.

'అదేమిటమ్మా అపుడే వచ్చేసావు? పరీక్ష బాగా రాసేవా?' అన్న తల్లి ప్రశ్నలకు వాసవి విసుగుతో 'ఏదో రాసేనులే అమ్మా' అంటూ తన గదిలోనికి వెళ్ళిపోయింది.

మర్నాడు రామనాథం వాసవి వద్దకు వెళ్ళి చూడమ్మా నీ పరీక్షలు గూడ అయిపోయాయి. ఫలితం నిన్న నీ స్వభావం చూస్తేనే తెలిసింది...'

'నాన్నా' అంటూ చేతుల్లో మొహాన్ని పెట్టుకొని ఏడ్చింది వాసవి.

బాధపడకు తల్లీ! ఏం చేస్తాం ఎలా రాసివుంటే అలా జరుగుతుంది. చూడమ్మా విశాఖపట్నంవారు సంబంధం కోసం నిన్ను చూడ్డానికి వస్తామని రాసేరు. వారికి వచ్చి చూసుకోమని రాస్తానా? నీకూ ఇష్టమైతేనే ఈ సంబంధం చేస్తాను. ఏమంటావు' అని ప్రశ్నించేరు.

'వాళ్ళను వచ్చి చూసుకోమను నాన్నా' అంది వాసవి,

'మంచిది తల్లి ఇవేళే వాళ్ళకు ఉత్తరం రాస్తాను.' అన్నారు రామనాథం.

♦ ♦ ♦

'వాసవీ త్వరగా నీ అలంకరణ పూర్తిచేసుకో వాళ్ళు కాచుకున్నారు.'

అంటూ గదిలోనికి వచ్చింది రాజేశ్వరి.

'పూర్తయి పోయిందమ్మా ఇదుగో' అంటూ వచ్చింది వాసవి. రాజేశ్వరమ్మ కూతురుని చూసింది. ఆనందంతో వాసవిని కౌగిలించుకొని. 'నా తల్లీ! లక్ష్మీదేవిలా వున్నావు. వరుడుకూడా చూడ ముచ్చటగా వున్నాడు. ఈడూ జోడూ బావుంటుంది. ఒకరి కొకరు నచ్చినట్లు చేయమని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. పద తల్లీ కాస్త తలవంచు' అంటూ రాజేశ్వరమ్మ వాసవిని తిసికొని పెళ్ళివారి ముందట కూర్చోబెట్టింది.

'అబ్బాయి ఎమ్. కాం చదువుతున్నాడు బావగారూ ఇది మొదటి సంవత్సరం ఇంకొక్క సంవత్సరంపోతే పూర్తిచేస్తాడు అమ్మాయి నచ్చితే కట్నం గూడ తీసికోనంటున్నాడు.' అది వరుడి తండ్రి గొంతు కలా వుంది.

'మీ పేరేమిటండీ?' అని రామనాథం వరుడని అడిగేరు.

'రాజశేఖరం'

ఏదో ఆలోచిస్తున్న వాసవికి ఆ గొంతుక ఆశ్చర్యాన్ని కలిగించింది. సంవత్సరం క్రిందట ఇదే గొంతుక వింది. రాజశేఖరం గారు కదా. తనకంత అదృష్టమా. మెల్లగా తలపైకెత్తి చూసింది వాసవి. ఆశ్చర్యం! రాజశేఖరం కుర్చీలో నిండుగా కూర్చొని వున్నాడు. తనను చూడటానికి వచ్చినవారు రాజశేఖరం. రాజశేఖరం తన్ను క్షమించి వివాహ మాడతాడా' తలపైకెత్తి చూసింది వాసవి. రాజశేఖరం తనవేపు చూస్తూ చిరునవ్వు నవ్వుతున్నాడు. సిగ్గుతో వాసవి తల వంచేసింది.

'ఇక మేము వెళ్ళి వస్తాం బావగారు. అమ్మాయి నచ్చినదీ లేనదీ, వారం రోజుల్లో ఉత్తరం రాస్తాము.' అన్నారు వరుడి తండ్రి.

పెళ్ళిచూపులకు వచ్చినది రాజశేఖరమేనని తెలుసుకున్న వాసవి మనస్సులో ఎంతో ఆనందం పొందుతుంది. 'రాజశేఖరం తనను భార్యగా అంగీకరిస్తాడా?' తను చేసిన పాపానికి తన్ను వివాహ మాడ్తాడా? ఎదురుగానున్న కన్యకా పరమేశ్వరి పటంవద్దకు వెళ్ళి చేతులు జోడించింది వాసవి. 'తల్లి రాజశేఖరం నాకు భర్తగా లభించేట్టు అనుగ్రహించు. ఈ జన్మకే గాదు. జన్మ జన్మలకు ఆయన్నే భర్తగా అనుగ్రహించు. నేను ఆయనకు చేసిన అన్యాయానికి పరిహారంగా జీవితాంతం అతనికి సేవచేస్తాను.' అనుకుంది మనస్సులో.

నాలుగురోజుల తరువాత పెళ్ళివారి వద్దనుంచి ఉత్తరంవచ్చింది. 'కన్యకాపరమేశ్వరి' వాసవి మొర ఆలకించి, అనుగ్రహించింది. వరుడికి పిల్ల నచ్చినట్టు నెలరోజుల్లో ముహూర్తాలు పెట్టమని రామనాథంకి రాసేరు రాజశేఖరం తండ్రి.

♦ ♦ ♦

శోభనం గది అందంగా అలంకరింపబడి వుంది. అగరువత్తుల వాసన ఎక్కడ చూసినా గుబాళిస్తుంది.

(తరువాయి 21వ పేజీలో)

ఎందువల్ల అంతగా అమ్ముడవడంలేదో తెలుసుకొనడానికి; కొత్తవాటిని ప్రజలకు పరిచయంచేసి, అవి ప్రజలకు నచ్చుతాయో లేదో తెలుసుకొనడానికి ఆ విక్రయశాల ప్రదర్శనాలయంలో నెలనెలా ప్రదర్శనలను ఏర్పాటు చేస్తుంటారు. కొనుగోలుదారులను, ఆ వస్తువులను విక్రయించే సంస్థల ప్రతినిధులను ఆ ప్రదర్శనలకు ఆహ్వానిస్తారు. కొనుగోలుదారులు వారికి అవి నచ్చినదీ లేనిదీ చెప్పి, ఎట్లా ఉంటే బాగుంటాయో-తమ సూచనలను యిస్తారు వీటినిబట్టి, ఆ విక్రయశాల వస్తువుల నాణ్యతను మెరుగు పరుచుకొంటుంది. అభిరుచులకు తగ్గట్టు వాటిని తయారు చేయించడమే గాక, కొన్ని సందర్భాలలో ధరలను కూడా మార్పు చేస్తున్నది.

ఆ బాల విభాగపు దర్శకుడు అలెక్సీ మిత్యుషిన్, 'ఆ కొనుగోలు దారుల అభిరుచులను, ఆవశ్యకతలను తెలుసుకోవాలంటే మాకు మొట్టమొదట అనేక విషయాలు ఆకళింపై ఉండాలి' అని, అందుచేతనే విక్రయశాల కార్మికులలో దాదాపు 5,500 మంది ఇంకా చదువుతున్నారని చెప్పారు. ఆ పాఠశాలలు యీ కార్మికులకు ప్రత్యేకంగా శిక్షణ నిస్తున్నాయి, కొందరు వాణిజ్య సెకండరీ స్కూలు వివిధశాఖలలో, కొంతమంది వర్తక విద్యాసంస్థలలో తరిఫీదు పొందుతున్నారు. ఆ విద్యాసంస్థలు, ఈ తరగతులను ఆ విక్రయశాల ఆవరణలోనే నడుపుతున్నాయి.

(9వ పేజీ తరువాయి)

రమ్యంగా అలంకరింపబడివున్న పందిరి మంచం, దానిపై మెత్తని పరుపుతోనున్న తెల్లని పాలనురుగువంటి దుప్పటి. మంచానికొక వేపు తినుబండారాలు, ఇంకో వేపున వున్న కుర్చీలో కూర్చొని వెన్నెలను చూస్తూ ఆనందిస్తున్నాడు రాజశేఖరం.

గాజులు 'గలగలా' శబ్దంతో ఆ వేపు చూసాడు రాజశేఖరం. దివినుండి దిగివచ్చిన అప్సరసలా కనిపించింది వాసవి.

'వాసవీ! అక్కడే నిలబడి పోయావేం? దగ్గరకు రా' అన్నాడు రాజశేఖరం.

మెల్లగా వచ్చింది వాసవి. ఆమె చుబుకాన్ని పట్టుకొని మెల్లగా తలపైకెత్తేడు.

'వాసవీ ఎమిటిదీ? ఏడుస్తున్నావా?' అన్నాడు.

వాసవి అతని కాళ్ళపైబడి 'నన్ను క్షమించండీ. మీరు నిర్దోషుల తెలియక ఆనాడు మిమ్మల్ని ఏవో అన్నాను. అంది ఆమె కంటిమండి వచ్చిన రెండు బాష్పబిందువులు అతని పాదాల్ని తడిపేయి.

రాజశేఖరం ఆమెను లేవనెత్తి 'వాసవీ ఆ విషయాలన్నీ ఎప్పుడో మర్చిపోయేను. ఆనాడు కాలేజీనుండి వెళ్ళిపోయి నేను విశాఖ కాలేజీలో తిరిగి చేరి అక్కడే బి. కాం. పాసయ్యేను. ఇక్కడనుండి వెళ్ళినతరువాత నిన్ను తలువని రోజేలేదు.' అంటూ ఆమె కన్నీళ్ళు తుడిచేడు.

'అసలేం జరిగిందంటే... ..' మాట పూర్తిచేయక ముందే ఆమెనోటికి తనచేతిని అడ్డుపెట్టి 'ఏం జరిగినా నువ్వు నన్ను నిర్దోషిగా తలచేవుగా: అంతేచాలు' అన్నాడు.

వాసవి అతని హృదయంపై వాలి 'మీదెంత మంచి మనస్సు' అంది.

చంద్రుడు మబ్బుల్లో కలసి పోయేడు.





పంపులు

మరియు

మోటారులు

'ఎన్. ఎం. ఐ.' పంపులు, మోటారులు అమర్చి మీ పంటలద్వారా అధిక లాభము పొందండి. కొన్ని సంవత్సరాల పరిశోధనా ఫలితమే యీ పరికరములు.

తయారించువారు

నిర్మలా ఇండస్ట్రీస్ : : కోయంబత్తూరు-2